

# మాష్టారూ నా చేతిలో చావేరు!

నన్నపనేని రమాదేవి

ను. ఏ శక్తీ నన్నాపలేదు. అందరూ వి(భాంతిగా చూస్తుంటారు. అయినా లెక్క్చేయను. అలా మిమ్మల్ని మన కాలేజీ లై(బరీలోకి తీసుకెళ్ళి లోనుండి గడివేస్తాను.

లై(బరీలోని పుస్తకాలన్నిటినీ, ఏ చిన్న పుస్తకాన్నీ వదలకుండా హాలు మధ్యలో పేర్చుతాను. ఆ పుస్తకాలమధ్య మిమ్మల్ని పదిలంగా పడుకోబెడ్తాను. పె(ట్రోల్ పోసి నిప్పంటిస్తాను! ఒట్టు! మిమ్మల్ని ఒక్క మాట కూడా మాట్లాడనివ్వను.

దురదృష్టవంతురాల్ని మాష్టారూ! ఈ కోరిక కూడా యిక తీరదని రూఢిగా తెలిసిపోయింది. హాస్పిటల్‌లోని ఈ బెడ్‌మీద యిలానే రాలిపోతాను. మహా అయితే పదిరోజుల్లో, పదిహేను రోజుల్లో!

. తీరని కోరికలతో చచ్చిపోతే ఆత్మ దెయ్యమై తిరుగుతుందంటారు. నిజమేనా మాష్టారూ!? అదృష్ట వంతురాలినయితే దయ్యమై చిరకాలపు నా ఈ చివరికోరికను తీర్చుకుంటాను. దయుంచి అప్పటిదాకా చనిపోకండి సార్ ప్లీజ్!

ఇప్పటిదాకా నాలో చిన్ని ఆశ! ఈ నా కోరిక టెలిపతీ లేకుంటే క్లెయిర్‌వాయిన్స్ ద్వారా మీకందకపోతుందా? మీ అంతట మీరే రాకుంటారా?? నా కోరిక తీర్చకుండా వుంటారా? రండి మాష్టారూ! త్వరగా రండి — నా ఈ కోరిక తీర్చుకోనివ్వండి.

మాష్టారూ! ఏ జన్మలో మీకేమన్యాయం చేసానని నా ఈ జీవితంతో యిలా ఆటలాడుకున్నారు. మీకంటే పదిమంది పసిపిల్లల్ని హత్యచేసిన కిరాతకులు ఎంతో నయం! వందమంది కన్నె పిల్లల్ని రేప్‌చేసిన నరరూప రాక్షసులు కూడా మీకంటే ఎంతో మంచివాళ్ళు. మీది (ప్రీ ప్లాన్డ్ కోల్డ్ బ్లడెడ్ మర్డర్!

శిక్ష... అలాంటి మీకు శిక్ష! మీరెంతో యిష్టపడే ఆ పుస్తకాలమధ్య సజీవంగా దహనం కాబడటమే! ఆ శిక్షవేసే అవకాశం నాకివ్వండి సార్ ప్లీజ్!

హిస్టీరికల్‌గా మారి యిలా (వాయటం లేదు మాష్టారూ! పూర్తి కాన్షస్‌లో వుండే (వాస్తున్నాను. ండు హృదయంతోటే మీ ఎండ్‌నిలా కోరుకుంటున్నాను. ఇలాంటి కోరిక నాకున్నందుకు మీరు నన్ను క్షమించిరుతారు. మీ (వేలుతో మీ కన్నే ొడుచుకొంటారు.

మీ అంతట మీరే మన కాలేజీ లై(బరీలోకి ెడిచివస్తారు. మిమ్మల్ని మీరు తగలబెట్టుకొంటారు. ఏ బి ఎ సాడిస్ట్! దట్స్ వాట్ అయ్ వాంట్!

హిప్నాటిజమ్ కాదు సార్! మీ నాశనాన్ని కళ్ళారా ూడాలన్న (పగాఢమైన కోరిక నాలో రగిలి రగిలి వరికీ రూపానికొచ్చింది.

ఏరి సార్!? ఎక్కడున్నారు మీరుదహరించిన ఆ బడాబడా రచయితలూ, రచయి(తులూ? తమకాచరణ యోగ్యంకాని విలువల్ని పుస్తకాల్లో (పతిక్షేపించే హాక్ రైటర్స్‌కెవరిచ్చారు?

అలాంటి పెద్ద(తోవలు పట్టించే రచనల్ని మామెదళ్ళలోకి ఇంజక్ట్ చేసే మీలాంటి (బోకర్‌గాళ్ళకెంతటి నైపుణ్యాన్నిచ్చాడు దేవుడు?! సదరు రచయి(తులనూ, రచయితలనూ కట్టగట్టి తీసుకురండి సార్. పనిలో పనిగా మీతోపాటు వాళ్ళనీ తగలెడతాను. భవిష్యత్తరం బలికాకుండా చూస్తాను.

ఎక్కడ? ఎవరిలో?? ఏ మేరకు (బతికున్నాయని!? పదేపదే మీరింతగా విలువల్ని మా మీద గుప్పించటం? చూపించండి ఒక్కరంటే ఒక్కరిని — ఒకరో, అరో మిగిలితే నాలా చేతులు కాల్చుకోకుండా మిగిలినవారిని?!

చాలా ఆలస్యంగా తెలుసుకున్నాను మాష్టారూ మీ విలువల వగలగురించి. ఇట్స్‌టూ లేట్. నాలో అప్పుడప్పుడూ మెదిలే ఓ (కేజీ థాట్ గురించి చెప్తే — మీ వంటి వాళ్ళపట్ల, మీరునాటిన విషబీజాలవల్ల ఎంతటి ద్వేషం తలెత్తిందో ఈజీగా అర్థమవుతుంది.

ఈ సంవత్సరంతో నా ఇంటర్ చదువయిపోతుంది. మరో మూడేళ్ళకి తలసరి మార్కులతోనయినా నాచేతికి పట్టావస్తుంది. దానితో ఏదో ఒకటి — ఎంత చిన్నదైనా సరే! ఓ ఉద్యోగం సంపాదించుకొంటాను. వచ్చే జీతంలో — ఓ పూటే తిని (బతికేలా నా శరీరాన్ని కండిషన్ చేసుకొంటాను. వీలయినంత పొదుపు పాటించి పైసాపైసా కూడపెడ్తాను. అలా కూడబెట్టే, పెట్టే — ఆ డబ్బంతటితో... నగలు, చీరలు, కార్లు, ఇళ్లు... ఇవన్నీ కొంటాననుకొంటున్నారా? ఇవేవీ కొనను. బుల్లెట్స్ కొంటాను. అవును ఓ మిషన్‌గన్, బుల్లెట్సూ కొంటాను. మీరు సరిగ్గానే విన్నారు.

అందరికీ ఆహ్వానాలు పంపుతాను. ఓ బహిరంగవేదిక సిద్ధంచేస్తాను. ఆ వేదికమీదికి మీ అందర్నీ మర్యాదగానే ఆహ్వానిస్తాను. కవాతుచేసే సైన్యంలా మిమ్మల్నందరినీ నిలుపుతాను.

నెమ్మదిగా స్తిమితంగా మీ అందర్నీ పరిశీలిస్తాను. నేనీ నిర్ణయం తీసుకోవటంలో తొందరపాటేమైనా వుందేమోనని మరోసారి ఆత్మవిమర్శ చేసుకొంటాను. అయినా నా నిర్ణయంలో మార్పేమీ తొంగి చూడబోదు. గురిపెట్టిన తుపాకీ నిప్పులుకక్కకా మానదు. గుండ్లు మీ గుండెల్ని ముద్దాడతాయి. కసి తీరిన ఆనందంతో నా కళ్ళు వింతశోభల్ని వెదజల్లుతాయి.

భయపడకండి మాష్టారూ! యివన్నీ "థాట్స్" మా(తమే. అమలుజరిపే అదృష్టం నాకెక్కడ పట్టుంది.

గుర్తున్నాయా మాష్టారూ! ఫైనల్ ఎగ్జామ్స్ అయిపోయిన చివరి రోజున లై(బరీ రూంలో రాక్‌లమధ్యకుండా ఏదో షెల్ఫ్ నుండి ఏదో షెల్ఫ్ లోకి తీసుకెళ్తూ నాతో మీరన్న మాటలు!? ఆ మాటల్లో, లేదా మీ గొంతులో తొంగిచూసిన మార్దవానికి నేపులకరించి — మీ మేధస్సుకి మోకరిల్లిన క్షణాలు!?

నిండైన వి(గహం, పెదవులపై ఎప్పుడూ చెక్కుచెదరని దరహాసం, విజ్ఞానంతో కాంతివంతమైన కళ్ళు — పరిపక్వతనందిన మహర్షిలావుండే మిమ్మల్ని చూసి, అభిమానంపెంచుకొని మీ మాటల్లో వ్యక్తమయ్యే విజ్ఞతపట్ల ఒకానొక ఆకర్షణ పెంచుకొని మీకు దగ్గరగా మసిలాం కానీ మాష్టారూ, శలభాలమయిపోతామని

పరిపక్వతనందిన మహర్షిలావుండే మిమ్మల్ని చూసి, అభిమానంపెంచుకొని మా మాటల్లో వ్యక్తమయ్యే విజ్ఞతపట్ల ఒకానొక ఆకర్షణ పెంచుకొని మీకు దగ్గరగా మసిలాం శలభాలమయిపోతామని ఊహించలేకపోయాం.

ఊహించలేకపోయాం.

మీకు తెలియదేమో మాష్టారూ! మన కాలేజీలోవున్న లెక్చరర్స్ అందర్నీ వర్ణించటానికి కావలసిన పదజాలాన్ని పదో తరగతిలోనే నేర్చుకొన్నాం. అసలు మీ పంతుళ్లంటే మాకు గౌరవం యింకా ముందే పోయిందిలే! మేం చదివిన ఎలిమెంటరీ స్కూల్లో నలుగురు డొక్కు ముసలి పంతుళ్ళుండేవారు.

కళ్ళు కనపడవని — ఏనాడూ పాఠం చెప్పని పంతులుగారొకరు,

దస్తూరీ బావోదన్న వంకతో ఏనాడూ బోర్డు మీద

ఓ ముక్కయినా రాసిన పాపాన పోని పంతులుగారొకరు,

నగంపళ్ళూడి పోయినా దొరికిన ప్రతి చిరుతిండినీ క్లాసులో పిల్లలెదురుగానే ఆబగా, కసాపిసా నమిలే గారపళ్ళ పంతులమ్మా,

మానవత్వం గురించి, మానవతా విలువల గురించి ఎన్ని క్లాసుల్లో ఎన్ని ఉపన్యాసాలిచ్చారు? ఎన్ని నీతిసూత్రాలు వల్లించారు? ఎందరెందరు రచయితల్ని కోట్ చేశారు. అన్నట్టు మీరూ ఓ రైటర్ కదూ? మీ రైటింగ్‌లో ఎంత అద్భుతమైన పాత్రల్ని చిత్రించారు!? ఎన్ని నీతుల్ని గుప్పించారు!? ఇవన్నీ చదివేగా నే గుడ్డిగా మిమ్మల్ని అభిమానించింది, ఆ అభిమానం ఆరాధనగా మారింది — ఆ ఆరాధనేగా చివరికి నన్నీగతికి తెచ్చింది?!

మాష్టారూ! ఇంత భ్రష్టుపట్టిపోయిన మీకు 'మోరల్ ఎడ్యుకేషన్' క్లాసులు తీసుకొనే అర్హతుందావి! అలా వేదికనెక్కి మీలో లేని, మీకు చాతకాని విలువల గురించి మాట్లాడటానికి మీకు సిగ్గనిపించేది కాదా? పేరు వెనకున్న డిగ్రీలు చూసి సంస్కారముంటుందనుకోవటం వెర్రిభ్రమ! పునాదిలో లేని సంస్కారాన్ని చదువుల్లో చూడాలనుకొన్న పిచ్చిదాన్ని నేను.

ఒక సెకనులో పోగొట్టుకున్నదాన్ని ఓ దశాబ్దం వెతుక్కున్నా దొరుకుతుందా? ఓ శతాబ్దం వగస్తే వెనక్కి వస్తుందా? 'ఎ ఫ్లో ఈజ్ ఆల్వేస్ ఏ ఫ్లో ఇన్ ది కారెక్టర్ ఆఫ్ ఎ వుమన్" ఆ తప్పే... ఆ ఒక్క తప్పే నన్ను నిప్పై కాల్చింది! కొన్ని లక్షల అశ్రుబిందువుల్ని రాల్చింది!!

"టు బి వీక్ ఈజ్ మిజరబుల్ ఇన్ డూయింగ్ ఆర్ సఫరింగ్" ఎప్పటికప్పుడు మనసు బలహీనపడకుండా స్థిరంగా నిలబడాలని ప్రయత్నిస్తున్నాను. క్షమించటం దైవత్వ లక్షణమవునో కాదో కానీ మానవత్వ లక్షణమని మాత్రం అనుకొంటున్నాను. నాలో మానవత్వం మరీ మరీ పెరగాలని కోరుకుంటున్నాను. మిమ్మల్ని పెట్రోల్ పోసి తగలబెట్టాలనే లాంటి కోర్కెలని అధిగమించాలని అభిలషిస్తున్నాను.

మీలాంటి వెధవల్ని మాత్రం తప్పక క్షమించి తీరాలి! యూ ఆర్ రిచ్లీ రిజర్వ్‌డ్ ఇల్! అలా మీ వేలితో మీ కన్నే పొడుచుకోవాలి! మా క్షమని ఆత్మన్యూనతని భరించలేక మీలో మీరే కుళ్ళి, కుళ్ళి చావాలి! మేబి ఎ స్ప్లిట్ పర్సనాలిటీ, బట్ అయ్ లవిట్!

రమణి 'మామిడి పిందెల్ని' తింది. వాళ్ళమ్మ మంత్రసానిని పిలిపించింది. పరువు కాపాడటానికి మూడోకంటికి తెలియకుండా అయిదు నెలల పిండాన్ని బయటికి పంపించే నాటు పద్ధతుల్లో రమణి ఊపిరి ఆగిపోయింది. మెడికోకావాలని కలలుగన్న చంద్రిక మీ ఆటలో మరో పావైన పాపానికి మూడో పెళ్ళివాడితో మూడు ముళ్ళేయించుకొంది. పురాణకాలంలో పుట్టాల్సిన ప్రమీల ఇప్పుడు పుట్టింది — మీతో మోసపోయానన్న షాక్‌తో పిచ్చిదయి 'నన్ను పెళ్ళి చేసుకోరూ, నన్ను పెళ్ళిచేసుకోరూ' అని కంటబడిన వాళ్లందరివెంటాబడ్తుంది.

నా జీవితంపట్ల, నా ప్రవర్తనపట్ల నాకు కొన్ని నిర్దుష్టమైన అభిప్రాయాలున్నాయి. అలా అని నేను సెంటిమెంటల్ ఫూల్‌ని కాను, నా భర్త ఎలా వుండాలో, నా భర్తతో నా దాంపత్యమెంత అన్యోన్యంగా వుండాలో — వాటిపట్ల నాకందమైన కలలున్నాయి. నా కలలు కన్నీళ్లుగా రూపాంతరం చెందిన క్షణంలో, నా ఊహలు భళ్ళున బద్దలయిన నిముషంలో, నా కన్యాత్వాన్ని ధారపోసిన వ్యక్తికి నేనే పదిహేవోదాన్నో, ఇరవయ్యోదాన్నో అన్న నిజం నన్ను కలవరపరిచినప్పుడు —

—లక్ష రేప్‌లకు గురయిన మానసిక వ్యధ...

—యాసిడ్‌లో స్నానం చేయాలన్నంత అసహ్యం...

—నిప్పుల్లో నిలువునా దగ్ధం కావాలన్నంత ఆవేదన...

...నన్ను చుట్టుముట్టాయి!

నా చదువూ, నా తెలివితేటలూ, నా వివేకమూ అన్నీ నా ఎదుట నిలబడి పరిహసించాయి!! నాపట్ల నాకు కలిగిన ఏహ్యతకి పరాకాష్టగా, ప్రాయశ్చిత్తంగా మీ మీద పోయాల్సిన పెట్రోల్‌ని నా మీదే పోసుకొన్నాను! హాస్పటల్‌లో చేర్చబడ్డాను!! జీవన్మరణాల మధ్య ఊగిసలాడుతూ ఊపిరికోసం పెనగులాడుతున్నాను!!!

నా స్వాభిమానాన్ని నేను కాపాడుకొన్నాను.

లక్ష బలహీనతల్ని క్షమించవచ్చు! ఒక్క నయవంచనని కూడా సహించకూడదు. ఈ చివరిరోజుల్లో ఓ దిగులు నన్నంటి పెట్టుకొనే వుంది. మీలాంటి నయవంచకుడ్ని ఏమీ చేయకుండానే వదిలినందుకు...

అనుభవం ఫ్లీటింగ్, ఇంపెరమెంట్ క్షణాల కక్కుర్తి బతుకోసం గౌరవప్రదమైన వృత్తినడ్డంపెట్టుకొని — యావత్ ఉపాధ్యాయ లోకానికి తలవంపులు తెస్తున్నారే! అది మాత్రం నేనూహించనిది.

మీలాంటి కొన్ని చీడపురుగుల్ని ఏరివేయందే విద్యాలయాలు బాగుపడవు. రండి మాస్టారు! త్వరగా రండి! చిరకాలపు నా ఈ చివరి కోరిక తీర్చుకోనివ్వండి.

మాస్టారూ! హీలింగ్ ప్రాసెస్‌కి ఆమడదూరంలో — మృత్యుముఖానికి చేరువవుతుంది శరీరం! ప్రతి డ్రెస్సింగూ ఒక ప్రత్యక్ష నరకం!! కన్నీటిధారలతో సమాంతరంగా వూజింగ్ కాల్పులు!!!

కొన ఊపిరి పోయే లోపు.

మీరు రాలేకపోతే దెయ్యమయ్యైనా నా కోరిక తీర్చుకొంటాను.

దయుంచి అందాకా చనిపోకండి సార్. ప్లీజ్!

ఊళ్ళో ఉన్న పేపర్లన్నీ బళ్ళోకి తెప్పించుకొని వాంటెడ్ కాలమ్స్ దాకా వదలకుండా చదువుతూ పిల్లలతో ఆరు పిరియడ్లూ అంకెలూ, ఎక్కాలు మాత్రమే వేయించే ఎక్కాల మాష్టారు.

కరివేపాకు దగ్గర్నుండి కోడిగుడ్లు ఉడకబెట్టించి తెప్పించుకోవటంవరకూ పిల్లల్ని వీధుల వెంట తిప్పి




## సరదా

"ఏమోయ్ భార్యామణీ? ఇవాళ ఆదివారంకదా? సరదాగా అలా ఎగ్జిబిషన్ కెళ్దామా? సినిమా కెళ్దామా?"

"ఎగ్జిబిషన్ కే వెళ్దామండీ. వచ్చేటప్పుడు సెకండ్ షో చూసిరావచ్చు"

"?!?!"

—ఎం.లక్ష్మీనారాయణ (హైదరాబాద్)




## ఇంపార్టెన్స్

జాతీయ ఉత్తమ నటిగా ఎంపికైన విజయశాంతిని ఇంటర్‌వ్యూ చేస్తూ ఓ హిందీ పత్రిక "మీరు మేకప్‌కి—డ్రెస్సెస్‌కి ఎంత ఇంపార్టెన్స్ ఇస్తారు?" అని అడగ్గా "ముందు మేకప్—డ్రెస్సుల కంటే ముఖ్యమైనది ఒకటుంది. అదే వర్క్ అంటే అంకితభావము. నేను ప్రతి సినిమాని వందశాతం డెడికేషన్‌తో చేస్తాను!

అని సమాధానం ఇచ్చిందట.

(కొత్తగా వచ్చే హీరోయిన్లు ఈ సంగతి తెలుసుకుంటే బావుంటుందేమో!?

—సామర్ల





## పెద్ద మనిషి

''రవికాంత్‌గార్కి—
మీ అబ్బాయి వారంనుండీ
స్కూల్‌కి హాజరు కావట్లేదు—''
అంటూ వుత్తరం రాశాడు హెడ్మా
స్టర్.
''మాస్టార్‌గార్కి
మావారు ఏకంగా పదిహేను
రోజుల్నుండి క్లబ్‌నుంచి ఇంటికే
రావట్లేదు. వుంటా—'' అంటూ
రిప్లయ్ ఇచ్చింది కాంచన.

—గొంటు శ్రీనివాస్ (కవిటి)

పాఠాలు రాలేదని చావబాదే ముక్కుపొడుం పంతులుగారూ— ఇలాంటి పంతుళ్ళ మీద గౌరవం ఎలా తెచ్చుకోవాలో మీరే చెప్పండి.

'ఆచార్యదేవోభవ' అన్న సూక్తిని మేం అవమానిస్తున్నామని బాధపడకండి. మీ నిర్వాకమే అలా చేయించింది. హైస్కూల్ సంగతి కూడా చెప్పమంటారా?

పాఠాలు చెప్పినా చెప్పకున్నా మా ఎలిమెంటరీ స్కూల్‌లో పంతుళ్ళు మీలా ప్రమాదకారులు మాత్రంకాదు. వాళ్ళకన్నా మీరు నాలుగాకులు ఎక్కువ చదివారు. ఎక్స్ట్రా రీడింగ్ కోసం దొరికిన ప్రతి పుస్తకాన్నీ చదవాలని తొమ్మిదో తరగతిలో మా క్లాస్‌మేట్ రోజారమణికి మీరిచ్చిన 'రమణి', 'రతిరహస్యాలు' పుస్తకాలు— అప్పుడే యవ్వనంలో కడుగుపెడుతున్న దాని మనసు మీద ఎంతటి విష ప్రభావాన్ని చూపాయో, ఆ సాహిత్యానికి ఎలా బానిసను చేసాయో, దాని బ్రతుకునెలా కాటువేసాయో తెలిసి కూడా 'గురుస్సాక్షాత్ పరబ్రహ్మ తస్మైశ్రీ గురవేనమః'' అని మీకెలా భజన చేయగలం మాష్టారూ!?

మీ గురించి, మీ 'ఘనకార్యాల' గురించి ఇంకా చాలానే తెలిసాయి మాష్టారూ!

''ఈ అయానిక బంధాలర్థంకావటంలేదు, చెప్పరా సార్?!'' అని పసిపాపకన్నా అమాయకంగా పక్కన నుంచొని అడిగిన చంద్రిక ఎత్తుపల్లాలని ఎక్స్‌రే కళ్ళతో చూసారని, ప్రాక్టికల్స్ పేరుతో అందరూ వెళ్ళిపోయేదాకా ఆపి పద్మ చేయిపట్టుకొని కక్కుర్తి కోర్కెలు కోరారని... ఇంకా ఇలాంటివే చాలా తెలిసాయి సార్. కాంచన, మాధవి, ప్రమీల... అంతా స్కేప్ గోట్స్ అని! బట్ ఇట్స్ టూ లేట్ సర్ చేతులు కాలాక ఆకులు దొరికాయి. 'అనుభవం అనేది బట్టతల వాడికి దొరికిన దువ్వెన లాంటిద''ట! సింథటిక్ వస్త్రాల్లో గోముఖ వ్యాఘ్రాల గురించి నాకిప్పుడిప్పుడే తెలుస్తోంది

మీ అంత నైపుణ్యంగా పాఠాలు చెప్పలేకపోయినా, మీలా ఎంతో మంది స్టూడెంట్స్‌ని ఆకట్టుకోలేకపోయినా— మీకన్నా పందుకొతిలా వుండే ఫిజిక్స్ లెక్చరర్, ఎలుగ్గొడ్డులా వుండే ఎకనమిక్స్ లెక్చరర్, ముచ్చుమొహం మాథమేటిక్స్ లెక్చరర్ ఖచ్చితంగా ఎన్నోరెట్లు గొప్పవారు సార్.


మా క్రుర చేష్టలతో వాళ్ళందరికీ విశేషణాలు చేర్చినా— వారు శారీరకంగా వికారులేమో కానీ మీలా మానసిక వికారులు మాత్రం కాదు.

మా టాలెంట్స్‌ని పెంచే ప్రయత్నం కొద్దో గొప్పో అయినాచేసారు వారు. మీకు మాత్రం మా పనితనం మీదకన్నా 'పడుచుదనం' మీదే మోజెక్కువ (కదూ?)

గవర్నమెంట్ మీకు ప్రమోషనిచ్చింది. హైస్కూల్‌నుండి కాలేజీకి పంపించింది. ఇంకాసేని ఎక్కువ కప్పల్ని తినే అవకాశం మీకు దొరికింది. మా దురదృష్టం ఇక్కడికీ దాపురించింది హైస్కూల్లో వున్నంతవరకూ నేను మీ కంట పడలేదేమో కాలేజీ చదువు నన్ను కాటేసింది.

ఎక్కడో చదివిన జ్ఞాపకం! కాలేజీ అనేది బావి లాంటిది. లెక్చరర్స్ (ముఖ్యంగా మీలాంటి వాళ్ళు)పాములు!! స్టూడెంట్స్ కప్పలు!! కాలేజీలో చదవటమంటే పడగనీడన పాఠాలు నేర్చుకోవటం. స్పష్టివింతంటే ఇదే!!

*




రావూస్ క్లినిక్
టి.బి.రోడ్
తెనాలి

హస్తప్రయోగం, అంగం చిన్నదగుట నరముల బలహీనత శీఘ్రస్ఖలనము, సుఖవ్యాధులకు. పిచ్చి, మతిభ్రమలకు, శాస్త్రీయచికిత్స, పోస్టుద్వారాచికిత్సకలదు స్వయంగా పరీక్షించి సలహాలు, మందులు ఇవ్వగలము.

డా॥ పి.వి.కె.రావ్ B.A.
సెక్స్ స్పెషలిస్టు, వైద్యవిద్వాన్, వైద్యాచార్య
ఫోన్స్ 3700 అండ్ 4010
ఆయుర్వేద ఇంజెక్షన్లు విద్యుచ్ఛక్తి పరికరములతో ప్రత్యేక చికిత్సకలదు.
PUSHPA SUVARNA